## 1

### విజయవంతమైన మీ వివాహానికి ...

# దేవుని యొక్క మార్గదర్శకత్వాలను అనుసరించండి

వివాహము కంటే మరేదియు అంధమైనది కాదు. వివాహములో వరుడు ఎంతో అంధమైనవాడుగా నుండును. మరియు వధువు ముందెన్నడు ఉండనంత అంధమైనదిగా ఉండును. అంధమైన పువ్వులు లేదా అలంకరణలో సంఘభవనము లేదా వివాహ వేధిక అలంకరించబడుతుంది. ప్రేమను గూర్చిన కీర్తనలు పాడబడతాయి, మరియు సువార్తికుడు వివాహాన్ని గురించిన దేవుని సంకల్పమును మాట్లాడుతాడు. వధువు, వరుడు "మరణము ఎడబాపు" వరకు ఒకరి యెడల ఒకరు ప్రేమ మరియు సన్మానమును కలిగియుందుమని ఇరువురు ప్రమాణాలు చేస్తారు. అటుతరువాత నూతన వధువరులను అభినందించుటలో వివాహ కార్యక్రమము కొనసాగుతుంది. తరువాత వివాహపు జంట "ఎల్లప్పుడు సంతోషముగా జీవిస్తారు." అదిసరేనా? కానీ తరచుగా చూచినట్లయితే అది అంతా తప్పు!

ఆ వివాహ బంధము భార్య కానీ భర్తగానీ చనిపోయిన తరువాతనే ముగుస్తుందన్నేదే వివాహ కార్యక్రమములో వధువరులు ప్రమాణం చేయబడిన మాటల యొక్క పూర్వ భావము. కానీ అమెరికాలో చూస్తే అలాగుండక వివాహ బంధాలన్నియు కూడా విడాకులతోనే ముగిస్తున్నాయి. అమెరికాలోని కొన్ని రాష్ట్రాలలో విడాకులనేది వివాహము కంటే కూడా సాధారణమైనవిగా మారిపోయాయి. ఈ మధ్యకాలములో మనుష్యులు నేర్పుగా మాట్లాడటము పరిపాటిగా మారిపోయింది. నీవు చాలా కాలమునుండి చూడని ఒక వ్యక్తిని చూసి నీ భార్య లేదా నీ భర్త ఎలా ఉంది/ఉన్నాడు అని అడిగినప్పుడు ఆ వ్యక్తి "ఎవరు నా మాజీ భార్యనా [లేదా భర్తనా]?" అని సమాధానమిస్తున్నారు.

సమస్య ఏమిటి? వివాహమును గూర్చిన అంధమైన కలలన్నియు కూడా విడాకులు కోర్టులో ముగిస్తుండగా, అసలు తప్పు ఎక్కడ జరుగుతుంది. ముఖ్యమైన విషయమేమంటే అసలు ఎలా ఈ విధమైన బాధకరమైన ముగింపును నిరోధించగలము? మీరు వివాహము చేసికొనేటప్పుడు ఎలా మీరు విడాకుల భారినుండి తప్పించుకొనగలరు?

సాధారణంగా మాట్లాడినట్లయితే ఈ ప్రమాదమును తప్పించుకొనుటకు మనము కొన్ని ముఖ్యమైన సూచనలు తప్పక పాటించవలెను. ప్రయాణము చేయునప్పుడు నీ వస్తువులను కోల్పోకుండ ఉండుటకు నీవు కొన్ని మంచి సూచనలను పొందవలసినవాడవై యున్నావు. మరియు వాటిని అనుసరించవలసినవాడవై యున్నావు. డాక్టర్ మందులు వ్రాసినప్పుడు వాటిని వేసుకొనే విషయములలో నీవు డాక్టర్ ఇచ్చిన సూచనలను తప్పక పాటించాలి, లేదంటే అవి చివరికి విషాధానికి దారి తీస్తాయి. అదేవిధముగా నీవు నీ వివాహము విజయవంతమైనదిగా లేదా సఫలమైనదిగా ఉండాలనుకున్నట్టయితే నీవు కొన్ని సూచనలను పాటించవలసిన వాడవైయున్నావు.

అయితే నీవు పాటించటానికి సరియైన మంచి సూచనలను ఎవరివ్వగలరు? పలురకాల సాధ్యతలను ఆలోచించవచ్చు.

**మీ తల్లిదండ్రులు కాదు ...**

మీరు మీ కుటుంబములో మీ తల్లిదండ్రులతో కలిసి జీవించునట్లు జీవించటానికి కొనసాగించవచ్చు. ఆ విధముగా జీవించుటకు ప్రజలు జాగ్రత్తపడతారు. మగపిల్లలు వారి తండ్రిని పోలిన భర్తలుగానో, లేదా తండ్రులుగానో మారుతారు. ఆడపిల్లలు సాధారణంగా వారి తల్లినిపోలిన భార్యలుగానో లేదా తల్లులుగానో నుండుటకు వారిని అనుకరిస్తూ వారిలా ఉందురు.

కొన్ని సార్లు వివాహాలు విజయవంతమైనవిగా ఉంటాయి. దీర్ఘకాలిక వివాహ బంధాలు కొన్ని కుటుంబాలలో కొనసాగునట్లుగా కనిపిస్తాయి. ఉదాహరణకు 2003లో 88 సంవత్సారాల వయస్సులో నా తల్లి చనిపోక ముందు అప్పటికే నా తల్లిదండ్రులు 69 సంవత్సరాల వైవాహిక జీవితాన్ని గడిపారు. నా భార్య యొక్క తండ్రి 1985వ సంవత్సరంలో చనిపోక ముందు నా భార్య తల్లిదండ్రులు 50 సంవత్సరాలకు పైగా వైవాహిక జీవితాన్ని గడిపారు. నా సహోదరుడు అతని భార్య 2004వ సంవత్సరంలో వారి యొక్క 50వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకొన్నారు. నేను నా భార్య కూడా “సువర్ణ ఘట్టాన్ని” 2008వ సంవత్సరంలో జరిపించుకొన్నాం. ఈ వాస్తవాలన్ని అనుకోకుండా సంభవించినవా? కాదు చాలా కష్టముతో సాధించినవి. నేను నా సహోదరుడు ఈ విధముగా వైవాహిక జీవితాన్ని గడపటానికి గల కారణము నా తల్లిదండ్రులు మరియు నా భార్య యొక్క తల్లిదండ్రుల యొక్క మంచి మాదిరి నుండి మేము ప్రత్యక్షముగానో లేదా పరోక్షముగానో నేర్చుకొనిన దానిపై ఆధారపడియుంది.

ఏదియేమైనప్పటికి మీ వైవాహిక బంధము మీరు మీ తల్లిదండ్రుల యొద్దనుండి నేర్చుకొనిన దానిపై ఆధారపడియుండినట్లయితే అనేక కారణాలను బట్టి సమస్యలు రావచ్చు (1) తల్లిదండ్రుల మాదిరి నుండి నేర్చుకొనుటకు నీవు మంచి ఫలభరితమైన లేదా విజయవంతమైన వైవాహిక జీవితాన్ని కలిగివుండిన తల్లిదండ్రుల చేత దీవించబడివుండక పోవచ్చు. అప్పుడు మీ వైవాహికబంధం విజయవంతమైనదిగా యుండునట్లు నేర్చుకొనుటకు ఎవరి తట్టు తిరుగుదురు? (2) కొన్ని సార్లు తల్లిదండ్రులు, మరియు బంధువులు ఇచ్చిన సలహాలు నీ వివాహబంధాన్ని విజయవంతమైనదిగా నుండుటకు సహకరించుటకు బదులు ఆ బంధాన్ని గాయపరచవచ్చు; లేదా ఆటంకపరచవచ్చు. (3) ఏ వివాహమైనా సరే రెండు కుటుంబాల కలయిక. ప్రతి కుటుంబము కొన్ని సొంత ఆచారాలను కలిగియుంటుంది. భర్త యొక్క కుటుంబము ఆచరిస్తున్న ఆచారములు, సాంప్రదాయాలు భార్య యొక్క కుటుంబముచే ఆచరించబడుచున్న ఆచారాలకు మరియు సంప్రాదాయాలకు విరుద్ధంగా నుండినట్లయితే ఆ నూతన జంట ఎవరి నియమాలను పాటిస్తుంది? మన కుటుంబములోగాని లేదా ఇతరుల కుటుంబములో గాని మంచి మాదిరికి కృతజ్ఞులమై యుండినప్పటికిని కేవలము ఒక కుటుంబము యొక్క మాదిరిని, సూచనలను పాటించినంత మాత్రాన ఒక బంధము విజయవంతమైనదిగా ఉంటుందని చెప్పలేము.

**సమాజము కాదు ...**

ఒక విజయవంతమైన వివాహబంధము ఏర్పడటానికి కావలసిన సూచనలు, సలహాల కొరకు సూచించుటకు అవకాశము గల ఇంకొక వ్యవస్థ సమాజము. సమాజముచే అంగీకరించబడిన నైతిక విలువలను పాటించుట ద్వారా ఒక వివాహబంధము విజయవంతమైనదిగా ఉండవచ్చు. కొన్ని సమాజములు “జారత్వమును” (ఇద్దరు సమ్మతిగల భాగస్వాములు మధ్య జరిగే లైంగిక క్రియ) నిర్లక్ష్యము చేసినప్పటికి చాలా మంది “వ్యభిచారము” (ఒకని యొక్క వివాహ భాగస్వామికి అవిశ్వాసముగా నుండుట) తప్పని ఇంకను నమ్ముచున్నారు. నీ భర్తకు గాని నీ భార్యకు గాని విధేయుడవై/విధేయురాలవై యుంటానని ఒప్పుకొనుట నిజముగా ఒక వివాహమును విజయవంతమైనదిగాను మరియు ఫలభరితమైనదిగా నుండుటకు తప్పక సహకరించును. ఏది ఏమైనప్పటికి దేవుని యొక్క దృష్టిలో జారత్వమనేది వ్యభిచారమంత పాపముగా ఉండగా సమాజము చేత అంగీకరించబడిన ప్రతి నియమము దేవునిచే అంగీకరించబడినదని లేదా వివాహానికి ప్రయోజనకరమైనదని అనుకొనుట క్షేమకరమైనది కాదు.

ప్రాశ్చాత్య దేశాలలో అత్యధిక విడాకులు నమోదగుటను బట్టి చూస్తే ఆధునిక ప్రమాణాలు, ఎల్లప్పుడు విజయవంతమైన వివాహాలను సృష్టించలేవని స్పష్టమగుచున్నది. ఒక వేళ 50% పైగా వివాహాలు విడాకులతో ముగుస్తున్నట్లయితే నీవు నీ వివాహములో సామాజిక ప్రమాణాలను అనుసరించినట్లయితే అప్పుడు నీ వివాహము విజయవంతమవటానికి కూడా కేవలము 50% అవకాశమును మాత్రమే కలిగివుంటావు కానీ అంతకంటే ఎక్కువ కలిగియుండవు.

ఇంకా ముందుకు వెళ్ళినట్లయితే, సామాజిక ప్రమాణాలను పాటించటం వలన ఒక వివాహపు జంట దేవుని సంతోషపెట్టగలదనే నమ్మకము లేదు. ఉదాహరణకు వివాహానికి సంబంధించి వివిధ సంస్కృతులు వివిధ జాతుల వారు ఈ క్రింది వాటిని ఆచరిస్తున్నారు.

- కొంతమంది స్వలింగ సంపర్కుల వివాహములను అంగీకరించుట మొదలు పెట్టిరి.
- కొన్ని సమాజాలలో సాంప్రదాయాలలో బహు భార్యత్వం వాడుకలో ఉన్నది ఆచరించబడుచున్నది.[1]
- అమెరికాలో కారణమున్నను, లేకున్నను అనేక విడాకులు సాధారణమైనవిగా అంగీకరించబడతాయి.

కొన్ని సాంప్రదాయాలు సంస్కృతి పరంగా అంగీకరించబడుచున్నవి గనుక దాని అర్థము క్రైస్తవులు అటువంటి వాటిలో పాలుపంచుకోవాలని అర్థముకాదు.[2] తమ్మును తాము నిష్కళంకమైన వారిగాను మరియు లోకమును అనుసరించరాదని (రోమీయులకు 12:1, 2). క్రైస్తవులు లోకము ప్రేమించకూడదని (యాకోబు 1:27). బైబిల్ బోధించుచున్నది (యోహాను 2:15–17). ఇంకొక మాటలో చెప్పాలంటే క్రైస్తవులు లోకమునకు విభిన్నముగా ఉండవలసినవారై యున్నారు. వివిధ ప్రజల యొక్క సాంప్రదాయాలను మరియు సంస్కృతులను అధ్యయనము చేయుచున్న ఒక సామాజిక వేత్త ప్రపంచంలోని అన్ని ప్రాముఖ్యమైన సాంప్రదాయాలు ఆమోద యోగ్యమైనవనే ముగింపునివ్వవచ్చు. కానీ క్రైస్తవులు

మాత్రము దేవుని వాక్యముపైనే తప్పక ఆధారపడవలెను.

### పండితులు కాదు ...

భార్య భర్తలుగా జీవించడము ఎలా అని నేర్చుకొనుటకైన మరొక మూలము అనేక సంఖ్యలోని పుస్తకాలు, శీర్షికలు, మరియు సంతోషకరమైన వివాహమును కలిగివుండుట ఎట్లు అనే సూచనలను అందించే వీడియోలు, తరచూ ఈ విధమైన వాటిని కొనేవారికి, మరియు క్రొత్తగా వివాహము చేసుకొన్నవారికి చాలా చక్కని సలహాలను అందించుచున్నవి. తమ వివాహమును విజయవంతమైన వివాహముగా చేసుకొనుటకు అంకితమైన ఏ జంటయైన సరే నైపుణ్యం గల పండితుల, బోధకుల మరియు సలహాదారుల యొద్దనుండి నేర్చుకొనుట కైన అవకాశమును సద్వినియోగం చేసుకొనవలెను.

ఏది ఏమైనప్పటికి ఒక హెచ్చరిక నైపుణ్యము గల పండితులు చెప్పవలసిన విషయములు అనేకములు ఉండినప్పటికి వారి యొక్క అభిప్రాయములు ఒక దానితో ఒకటి విరుద్ధముగా ఉండవచ్చు. కొన్ని సార్లు వారి యొక్క సలహాలు అసలు ప్రయోజనములేనివిగానే యుండవచ్చు. మనస్తత్వ శాస్త్రవేత్తలు లేదా డాక్టర్లు ఒక భార్యగాని లేదా భర్తగాని వివాహమును విజయవంతమైనదిగా చేసుకొనక పోయినట్లయితే విడిపోవుటలో తప్పేమిలేదని చెప్పే సాంప్రదాయాలను గూర్చి మాత్రమే నేర్చుకొనిరి. వివాహమును జీవితకాలముండాలనే కోరుకొనే ఎవరైన సరే వివాహమును విడిచిపెట్టవచ్చుననే సలహానుండి తప్పక జాగ్రత వహించవలెను.

అదేవిధముగా, వివాహాన్ని గూర్చి గొప్పగా చెప్పుచున్న ప్రఖ్యాతిగాంచిన పుస్తకములను పూర్తిగా నిర్లక్ష్యము చేయకు మరియు సువార్తికులనుండి, సలహాదారునుండి వివాహాన్ని గూర్చిన మంచి మాటలు అందుబాటులో ఉన్నప్పుడు వాటిని తిరస్కరించకూడదు.[3] వివాహ విషయములో నీవు నీ తల్లిదండ్రుల యొక్క మరియు సమాజము యొక్క ప్రమాణాలను నిర్లక్ష్యము చేయలేవు, కానీ నీవు నీ వివాహము విజయవంతమైనదిగా మరియు బలమైనదిగా ఉండుటకు ఈ మూలాధారాలు ఏవి కూడ తప్పని మార్గదర్శకాలు కానేరవు. ప్రతి విషయంలో నీవు సలహాలను మరియు సూచనలను రెండిటిని స్వీకరించిన తరువాత వివాహమును గూర్చిన చిట్టచివరి అధికారముతో వాటిని బేరీజు వేయవలెను.

అయితే ఆ అధికారమేది? మీ వివాహమును విజయవంతమైన వివాహముగా చేయుట ఎట్లు అన్న ప్రశ్నకు తల్లిదండ్రుల వద్ద, సమాజము వద్ద, లేదా పండితుల వద్ద, తగిన సమాధానము లేకుండినట్లయితే ఎవరు దానికి సమాధానమును చెప్పగలరు? మంచి వివాహ బంధమును ఏర్పరచుకొనుట ఎట్లో ఎవరు అధికారముతో చెప్పగలరు?

### ... దేవుడు!

పై ప్రశ్నకు సమాధానుము “దేవుడు”! విజయవంతమైన వివాహమును నిర్మించుటను గూర్చి ఆయన మాత్రమే సరియైన సమాధానమును కలిగివున్నాడు. కనీసము రెండు కారణా లను బట్టి మనమాయన మార్గదర్శకత్వాలను పాటించవలసినవారమై యున్నాము! ఆ కారణా లేమనగా:

**(1) ఆయనే వివాహానికి సృష్టికర్త కాబట్టి**

దేవుడు సృష్టికర్త! ఆయనే స్త్రీ పురుషులను సృష్టించాడు. కాబట్టి వారి యొక్క అవసరాలేమిటో ఆయనకు తెలియును. వారి అవసరాలను తీర్చుటకు ఆయనే వివాహ వ్యవస్థను ఏర్పాటు చేసిన తరువాత ఆ వివాహములో భార్య భర్తలు ఎలా వ్యవహరించాలో దానికి కావలసిన సూచనలు కూడా యిచ్చాడు. ఒక వస్తువును గూర్చి సృష్టించిన వారికంటే మరి ఎవరికి ఎక్కువ తెలియును? ఒక పనిముట్టుతో నీకొక సమస్య ఉంటే దానినెట్లు పనిచేయించవలెను అనేది తెలియకుండినట్టయితే అది పని చేయునట్లుగా చేయుట కైన ప్రమాణీకమైన సూచనల కొరకు నీవెవరి తట్టుతిరుగుదువు? ఉత్పత్తిదారుని తట్టుకు తిరుగుదువు! అదేవిధముగా ప్రజలు వివాహమును విజయవంతమైనదిగా చేయుట ఎట్లో నేర్చుకొనుటకు దేవుని తట్టును మరియు దాని విషయమై దేవుడేమి చెప్పినాడో నేర్చుకొనుటకు ఆ వాక్యము తట్టును తిరగవలసినవారై యున్నారు.

**(2) ఆయన విధేయులకు ప్రతిఫలమును అవిధేయులను శిక్షను యిస్తాడు కాబట్టి**

ప్రజలు వివాహాన్ని గూర్చి దేవుని యొక్క సూచనలను పాటించవలసినవారై యున్నారు. ఎందుకనగా, దేవుని యొక్క సూచనలను, ఆజ్ఞలను పాటించుటయనేది ఈ లోకములోను దీని తరువాత కూడ సంతోషమును కలిగించును.[4] దేవుని యొక్క ఆజ్ఞలకు అవిధేయులైయుండుట అనేది ఆయనద్వారా శిక్షణ తెచ్చి పెట్టును. దేవుడు మోషే కాలములో ధర్మశాస్త్రములో విధేయత మరియు అవిధేయత యొక్క పర్యావసానము వ్రాయించెను (లేవీయకాండము 26:3–39; ద్వితీయోపదేశకాండము 27:15–28:68 చూడు). క్రొత్త నిబంధనలో యేసు తన మాటలకు విధేయులగుట మరియు అవిధేయులగుటకు మధ్యగల భేదమును ఇసుకపై ఇల్లు కట్టుకొని కూలిపోవుటకు – మరియు బండపై ఇంటిని కట్టుకొని చాలా కాలము నిలిచి యుండుటకు మధ్యగల భేదమును పోలి యున్నది (మత్తయి 7:21–27 చూడు).

*పాత నిబంధన గ్రంథములోని ఉదాహరణలు.* దేవుని యొక్క ప్రాముఖ్యమైన ఆజ్ఞలను తిరస్కరించుటవలన వచ్చు ఆపదలను గూర్చి పాత నిబంధన గ్రంథము అనేకమైన ఉదాహరణలను అందించుచున్నది. నోవహు కాలములో అప్పటి ప్రజల యొక్క అవిధేయతవలన వారిపైకి తేబడిన జలప్రవాహము "దేవుని కుమారులు" "నరుల కుమార్తెలు" చక్కనివారని చూసి వారిని వివాహము చేసుకొనుటవలన సంభవించింది (ఆదికాండము 6:1–4). ఇశ్రాయేలీయులు వాగ్దానపు దేశములో ప్రవేశించుటకు ముందు ఇశ్రాయేలీయులు దేవునితో చేసుకొనిన వివాహపు ప్రమాణాలను మరచి మోయాబీయులలో వ్యభిచారము చేసిరి దాని ఫలితంగా 24,000 మంది ఇశ్రాయేలీయులు తెగుళ్ళచే మరణించిరి (సంఖ్యాకాండము 25:1–9). దావీదు యొక్క వ్యభిచార పాపము ప్రమాదకరమైన ఫలితమును ఇచ్చెను (2 సమూయేలు 11; 12[5]). బయలు దేవతలను ఆరాధించుట దాదాపు ఇశ్రాయేలు రాజ్యము యొక్క ఉత్తర దేశము నాశనమునకు కారణమాయెను. దేవుడు పరదేశీయులను వివాహము చేసుకొనకూడదని నిషేదించినప్పుడు ఆహాబు యెజెబెలును (1 రాజులు 16:29–33) వివాహము చేసుకొనుట మరి యెక్కువ పర్యావసానికి దారి తీసింది (నిర్గమకాండము 34:16; ద్వితీయోపదేశకాండము 7:3, 4 చూడు). చివరికి బబులోను చెర తరువాత కూడ యూదులు తమ భార్యలను విడిచి

విగ్రహారాధికులను వివాహము చేసుకొనుచూ దేవుని యొక్క ఆజ్ఞలను మీరుటవలన వారు విఫత్తునకు లేదా యూదుల నాయకులు వారిపై చర్య తీసుకొనుటకు దారి తీసి వుండవచ్చు (ఎజ్రా 9:10; మలాకీ 2:10–16తో పోల్చు).

*పాత నిబంధనలో దేవునిచే దీవించబడిన అనేక మంది జంటలను గూర్చిన ఉదాహరణలు కలవు:* రూతు మరియు బోయజు (రూతు 4:13–21; మత్తయి 1:5, 6), హన్నా మరియు ఎల్కానా (1 సమూయేలు 1), మరియు నోవహు అతని భార్య (ఆదికాండం 6–10).

*క్రొత్త నిబంధన ఉదాహరణలు.* క్రొత్త నిబంధన గ్రంథములో వ్యభిచారముచే దేవుని యొక్క చట్టమును తృణీకరించినవారు శాశ్వతమైన శిక్షచే భయపెట్టబడిరి (ప్రకటన 21:8; హెబ్రీయులకు 13:4). దీనికి ప్రతిగా తమ తల్లిదండ్రులకు విధేయులగుటకు దేవుని యొక్క ఆజ్ఞలను పాటించువారికి ఆశీర్వాద వాగ్దానము చేయబడింది (ఎఫెసీయులకు 6:1–3). తమ భర్తలకు లోబడుటకు దేవుని యొక్క ఆజ్ఞలను పాటించు భార్యలు తమ భర్తలను క్రీస్తులోనికి మార్చబడుటను చూచుట ద్వారా దీవించబడుదురు (1 పేతురు 3:1, 2).

కేవలము భావమును తప్ప వివాహమును గూర్చి దేవుని యొక్క ఆజ్ఞలకు విధేయులైన వారి లేదా విధేయులు కానీ వారికి ఆశీర్వాదములు లేదా శాపములను గూర్చి క్రొత్త నిబంధన మరే ఇతర ఉదాహరణలను అందించుటలేదు. వివాహమును గూర్చి దేవుని యొక్క ఆజ్ఞలను నమ్మదగిన విధముగా పాటించు విశ్వాసులైన జంటలు మెచ్చుకొనబడిరి. జెకర్యా మరియు ఎలిజబెతు వారి వృద్ధాప్యంలో కుమారునిచే దీవించబడ్డారు (లూకా 1:5–25, 57–66). అకుల మరియు ప్రిస్కిల్లా వారు చేసిన మంచినంతటిని బట్టి పౌలుచే మెచ్చుకొనబడ్డారు (రోమా 16:3, 4) మరియ, యోసేపు దేవుని యొక్క కట్టడలకు నమ్మదగినవారిగా యుండి ప్రభువునకు భూసంబంధమైన తల్లిదండ్రులుగా దీవించబడిరి (మత్తయి 1:18–25). అదే విధముగా, ఎవరైతే క్రైస్తవులు తమ వివాహములో దేవుని యొక్క ఆజ్ఞలను పాట్టించాలని చూస్తారో వారు కేవలము విడాకుల విఫత్తును తప్పించుకొనుటయేకాక, దేవుని యొక్క వాక్యమునకు వారి విధేయతను బట్టి దీవించబడతారు.

## ముగింపు

టైటానిక్ అను సముద్ర యుద్ధ నావ ఇంగ్లాండ్‌లోని బంట్ ట్యాంప్టన్ అనే ఓడరేవు నుండి న్యూయార్క్‌కు ఏప్రిల్ 10, 1912లో మొదటిసారిగా సముద్ర ప్రయాణము ప్రారంభించినప్పుడు అది మునిగిపోదని అనుకున్నారు. కానీ, అది కేవలము రెండు రోజుల ప్రయాణంలో అది ఒక మంచు పర్వతాన్ని ఢీకొని కేవలము మూడు గంటలలో మునిగిపోయింది. దానికి ఫలితముగా సుమారు 15 వందలమంది చనిపోయారు. వేడుకలో పాల్గొని *ఓడలో ప్రయాణము* చేస్తున్న వారు ఎవరు కూడా విఫత్తును ఉహించలేదు కాని చివరికి అలా జరిగింది.

అనేకమైన యౌవ్వన జంటలు తమ జీవన ప్రయాణంలో వారి వివాహమనే నావ మునిగిపోదని వారు కేవలము సముద్రములోని మంచు పర్వతాలను కనుగొనటానికే ప్రయాణం చేస్తున్నారనుకొని వేడుక చేసుకుంటారు. జీవితములో ప్రాణాంతకమైన అవరోధాన్ని నిరోధించబడకపోతే అవి వివాహాన్ని ముక్కలుగా చేస్తాయి. ప్రతి యొక్క యౌవ్వన జంటకు అవసరమైనదేమనగా ఆటంకాలు (మంచుపర్వతాలు) ఎక్కడున్నాయో తెలుపుచూ వాటిని

ఎలా తప్పించుకొనుటకు అవసరమైన సహాయమును అందించు మంచిచార్టు కావాలి. భార్య, భర్తలు ఎక్కడ అటువంటి చార్టులను కనుగొనగలరు? కేవలము ఒక చోట: విపత్తును తప్పించగల దేవుని యొక్క ఆజ్ఞలు, సూచనలు కేవలము ఆయన పుస్తకమైన బైబిల్‌నందు మాత్రమే కనుగొనగలము!

మీరు సలహాలు వినుచూ, సహాయము వెతుకుచూ, కొన్ని వ్యక్తిగత సహాయాన్ని అందించు పుస్తకాలు చదువుచుండినను మీరు మీ వివాహాన్ని విజయవంతమైనదిగా ఉండునట్లు తెలుసుకొనుటకు సర్వోన్నతమైన అధికారమునుండి వచ్చిన పుస్తకముపై ఆధారపడవలసివుంది: అదే బైబిల్! నీవు నీ వివాహము విజయవంతమవ్వాలనుకుంటే వాక్యమును చదువు మరియు దానిని అంగీకరించు! దేవుని యొక్క వాక్యము మీ జీవితమును నడిపిస్తూ మీ వివాహానికి స్థిరమైన రూపమును ఇవ్వనియండి!

---

సూచనలు

[1]బహు భార్యాత్వము పాత నిబంధనలో ఆచరించబడినప్పటికిని అది మత్తయి 19లో యేసు చెప్పిన ప్రకారము వివాహమునకు దేవుని యొక్క సంకల్పంలో భాగం కాదు! స్పష్టముగా సూస్తే “మనుష్యుల హృదయ కాఠిన్యమును” బట్టి దేవుడు దీనిని పాత నిబంధనలో అనుమతించాడు (మత్తయి 19:8). [2]ఉదాహరణకు, బైబిల్ స్వలింగ సంపర్కమును ఖండించుచున్నది (రోమా 1:27; 1 కొరింథీయులకు 6:9, 10). మనతో యేసు మత్తయి 19:4–6లో ఒకడు తన “భార్యతో” ఏకమవ్వవలెను (“భార్యలు” బహువచనము కాదు) అని చెప్పిన దానిని బట్టి బైబిల్ బహు భార్యాత్వమును కూడా ఖండించుచున్నది. [3]వివాహానికి సిద్ధపడుచున్న క్రైస్తవ జంటలు వాస్తవానికి సువార్తికుల, పెద్దల, మరియు ఇతర క్రైస్తవ సలహాదారుల సఆయమును, సలహాలను ఎత్తుకొనవలెను [4]వివాహపు జంట దేవునిని అంగీకరిస్తే సమస్త సమస్యలనుండి రక్షించబడుదురని చెప్పుటలేదు. [5]ప్రత్యేకముగా 2 సమూయేలు 12:11, 12 మరియు ఇశ్రాయేలీయుల యొక్క విజయ గాధను చూడుము.